మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ముమ్మర తనిఖీలు : సీఐ రమేష్

విశాలాంధ్ర-చింతపల్లి : మావోయిస్టు అమరవీరుల వారోత్సవాలను సివిల్ మరియు ప్రత్యేక పోలీసు బలగాలతో నియంత్రించేందుకు అనుమానత ప్రదేశాలలో అనునిత్యం ముమ్మర తనిఖీలు నిర్వహిస్తున్నామని స్థానిక సీఐ రమేష్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత నెల 28 నుండి మావోయిస్టులు నిర్వహించ తలపెట్టిన వారోత్సవాలను భగ్నం చేసేందుకు గడచిన ఇరవై రోజులుగా మన్య ప్రాంతంలో ముమ్మర కూంబింగ్ లతో పాటు, బాంబ్, డాగ్ స్క్వాడ్ లతో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శనివారంతో ఈ వారోత్సవాల ముగింపు కానున్న నేపథ్యంలో మావోయిస్టులు తమ ఉనికిని చాటుకునేందుకు ఎక్కడా, ఎటువంటి విధ్వసకర సంఘటనలకు పాల్పడకుండా అనుమానిత ప్రదేశాలు, ముఖ్య కూడళ్ళలో తనిఖీలను మరింత పటిష్ఠం చేయడంతో అడుగడుగునా వాహనాలను, వ్యక్తులను తనిఖీ లు చేయడం జరుగుతుందన్నారు. మావోయిస్టు టార్గెట్ వ్యక్తులతో పాటు, ప్రజా పతినిధులు అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

చిత్తశుద్ధితో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఆగస్టు 15వ తేదీన తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాటశాల మైదానంలో నిర్వహించ తలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆమేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై ఐటిడిఎ సమావేశ మందిరంలో శుక్రవారం ఉదయం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయం తో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అవార్డుకు గౌరవం పెరిగేలా, ఉత్తమ పనితీరు కనబరిచిన, అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని హితవు పలికారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. డిఆర్డిఎ, డ్వామా, వ్యవసాయ, ఉద్యాన, కాఫీ, వైద్య ఆరోగ్య, పర్యాటక, అటవీ, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలు ప్రస్ఫుటించేలా శకటాల ప్రదర్శన, ఐసిడిఎస్, జిసిసి, కాఫీ, అగ్నిమాపక, వ్యవసాయ, ఉద్యాన శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. స్వాతంత్ర్య వేడుకలు అనంతరం వేడుకల్లో ప్రదర్శించిన శకటాలు పట్టణంలో కూడా ప్రదర్శనగా తిరగాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించాలని సూచించారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడినా ఇబ్బంది లేకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయాలని ఆదేశించారు. శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్‌నెస్ చెక్ చేసుకోవాలన్నారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, వేడుకలకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 5వ తేదీలోగా పంపించాలని చెప్పారు. సమావేశంలో ఐటిడిఎ పిఒ వి. అభిషేక్, డిఆర్ఓ బి.పద్మావతి, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, ఐటిడిఎ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌పి గ్యాస్ కనెక్షన్ ఈకేవైసీ పేరిట దోపిడీ

- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం!
- సందులో సడేమియా అంటూ గ్యాస్ లబ్ధిదారుల నుండి అడ్డగోలుగా వసూళ్లు
- ఉచితంగా చేయాల్సిన ఈకేవైసీ నగదు చెల్లిస్తేనే చేస్తున్న పరిస్థితి

విశాలాంధ్ర- జి.కె.వీధి : హెచ్పిసిఎల్ గ్యాస్ నూతన కనెక్షన్లు, పాత కనెక్షన్ల ఈ కేవైసీ కి సంబంధించి జీకే వీధి లో దోపిడీ సాగుతుందని వంట గ్యాస్ వినియోగదారులు ఆరోపిస్తున్నారు. అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని హెచ్‌పి గ్యాస్ ఈ కేవైసీ చేయించుకోవాలంటే నగదు (400) చెల్లించాల్సిందేనని నిర్వాహకులు వినియోగదారుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల నేపథ్యంలో భాగంగా త్వరలో ప్రతి ఇంటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ బండలు ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు తప్పనిసరిగా ప్రతి గ్యాస్ వినియోగదారుడు తాము వినియోగిస్తున్న గ్యాస్ కేంద్రాల వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలని సూచించడంతో అసలు కథకు తెర లేచింది. వినియోగ దారులు కచ్చితంగా గ్యాస్ కేంద్రాలకు వెళ్లి ఈ కేవైసీ చేయించుకోవాల్సిన అవసరం ఉండడంతో నిర్వాహకులు దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావించి గూడెం కొత్త వీధి హెచ్‌పి గ్యాస్ స్టేషన్ సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వస్తున్న హెచ్పీ గ్యాస్ లబ్ధిదారుల నుండి ఈ కేవైసీ చేయడానికి 200 ఇతర ప్రాంతాల నుండి ట్రాన్స్ఫర్ చేయడానికి 200 బ్యాంకు లింకేజీ చేయడానికి 200 అన్ని బాగుంటే ఓన్లీ ఈ కేవైసీ చేయడానికి 200 ప్రతి లబ్ధిదారుల వద్ద తీసుకుంటున్నట్లు, ఇదేమని ఎవరైనా ప్రశ్నిస్తే విద్యుత్ లేదు, నెట్ పనిచేయడం లేదు మీరు మళ్ళీ రండి అంటూ వెనక్కి పంపిస్తున్నారని, వంట గ్యాస్ కలిగిన ప్రతి ఒక్కరు ఈకేవైసీ చేయించుకోవలసిన అవసరం ఉండడంతో దీనిని నిర్వాహకులు తమకు అనుకూలంగా మార్చుకోవడానికి గూడెం కొత్త వీధి హెచ్‌పి గ్యాస్ స్టేషన్ నిర్వాహకులు తమ ఇష్టారీతిన వినియోగ దారుల వద్ద నుండి అధిక మొత్తంలో నిధులు వసులు చేస్తున్నారని, ఈ విషయంపై ఇటీవల కొందరు లబ్దిదారులు తమకు జరిగిన అన్యాయాన్ని ప్రశ్నించినా, దీనికి సంబంధించి రెవెన్యూ, హెచ్పి విజిలెన్స్ అధికారులు ఎవరూ స్పందించకపోవడం పట్ల గ్యాస్ లబ్దిదారులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. పట్టపగలే గ్యాస్ ఈ కేవైసీ కి నిబంధనలకు విరుద్ధంగా నగదు వసూలు చేస్తున్నా, మండల రెవెన్యూ, సంభందిత శాఖ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం పట్ల పలువురు ఆందోళన ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్భయంగా తమ వద్ద నుండి గ్యాస్ ఈ కేవైసీ కోసం నగదు వసూలు చేస్తున్నారని, ఈ విషయం పలువురు అధికారులకు తెలిసినప్పటికీ చర్యలు చేపట్టడం లేదని ఆరోపించారు. ఈ విషయమై సంబంధిత నిర్వాహకులను వివరణ కోరాలని ప్రయత్నించగా బాధ్యులైన వ్యక్తులు కార్యాలయంలో లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికార యంత్రాంగం చర్యలు తీసుకొని గ్యాస్ ఈ కేవైసీ ఉచితంగా చేసేలా చూడాలని, లేదంటే ఈ విషయం జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుందని వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం,జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భరత్‌కుమార్ నాయక్, అధ్యాపకులు ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఆయన స్మృతికి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పింగళి వెంకయ్యని జాతీయ జెండా ఆవశ్యకతను గొప్పతనాన్ని కొనియాడారు.కళాశాల చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమకాలంలో 1906 నుంచి 1922 వరకు జరిగిన వివిధ స్వతంత్ర ఉద్యమ ఘట్టాల్లో ముఖ్యమైన పాత్ర పోషించారన్నారు. అలాగే 1916లో భారతదేశానికి ఒక జాతీయ జెండా అనే పుస్తకాన్ని ఆంగ్లంలో రాసి ప్రచురించారని అటువంటి గొప్ప వ్యక్తి మన ఆంధ్రుడు కావడం మనకు ఎంతో గర్వకారణం అన్నారు.ఆర్ట్స్ విభాగాధిపతి పి.నాగబాబు మాట్లాడుతూ పింగళి వెంకయ్య రూపొందించిన మన జాతీయ జెండాను భారత జాతీయ కాంగ్రెస్ 1921లోఆమోదించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్య సి కోఆర్డినేటర్ డాక్టర్ పి.కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓయం అనిత కుమారి,అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, పి.సుందరి, రాణి, ఎస్.రాజు, వికామేశ్వరరావు బి.లచ్చన్న, ఎస్. అప్పారావు కే సునీల్ ఎస్ సోంబాబు, ఆర్ట్స్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గన్నవరం గ్రామానికి వరద సాయం కోరుతూ గ్రామస్తులు రాస్తారోకో

విశాలాంధ్ర-ఎటపాక : వరద సహాయం కోరుతూ ఎటపాక మండలం గన్నవరంలో నిరసన కార్యక్రమం, చేపట్టిన ఎంపీటీసీ కంటె రాజు, సర్పంచ్ గడం భద్రమ్మ, ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ (శైలజ), గ్రామస్థులు మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ప్రతి ఏటా మా గన్నవరం గ్రామం ముంపునకు గురవుతుందని దీంతో బిక్కు బిక్కు మంటూ వరద భయంతో పునరావాసం లో నెలలు తరబడి ఉంటున్నారని, వారి తో పాటు గోదావరీ చుట్టూ ముట్టడంతో గ్రామస్తులు దారులు లేక పనుల లేకపోవడంతో ఇంటివద్దనే ఉంటున్నామ్మన్నారు. పొలాలు గోదావరి ముంపునకు గుర్వవ్వడంతో 4నెలల వరకు రైతులు పంటలు వెయ్యడానికి వీలులేదు. రైతు పైనే ఆధార పడి ఇక్కడ గ్రామస్తులు జీవిస్తున్నారని, ఇప్పుడు రైతు పని లేనప్పుడు రైతు కూలీలు పనులు లేక పస్తులుండవల్సి వస్తుందన్నారు. చుట్టూ పక్కల మండలాల వారికి వరద ముంపు గురికాని వారికి కూడి వరద సహాయం 3వేల రూపాయలతో పాటు, 25 కేజీల బియ్యం అందించారని, మా మండలంలో మా గ్రామం చుట్టూ నీరు చేరి పంటలు వేయలేని మాక కూడా వరద సహాయం అందించాలని డిమాండ్ చేశారు ఇదే విషయం మా గ్రామానికి వచ్చిన జాయింట్ కలెక్టర్ గారికి కూడా పలమార్లు తెలిపామని , వరదలలో ఇళ్ళు మునిగి బస్టాండ్ లో వుంటున్న పల్లె కారులకు టార్పాలిన్ లు ఇవ్వాలని .వరద సహాయం బియ్యం, నిత్యావసర వస్తువులు3000వేల రూపాయలు గ్రామ పంచాయతీ లోని వారందరికీ ఇచ్చేంతవరకు ,ఎన్ని రోజులైనా ఇక్కడే వుండి మా ఆవేదన, నిరసన తెలిపారు. నిరసన స్థలానికి ఎటపాక ఎస్సై పార్థసారథి తో పాటు డిప్యూటీ తహసీల్దార్ పృథ్వీ చేరుకొని వారి ఆవేదన విని సమస్య పరిష్కరించే విదంగా చేస్తామన్నారు. నిరసన విరమించారు.

శివలింగాపురం పాఠశాలలో వైద్యశిబిరం

విశాలాంధ్ర-అనంతగిరి : శివలింగపురం గిరిజన ఆశ్ర మోన్నత బాలుర పాఠశాలలో అనంతగిరి వైద్య సిబ్బంది విద్యార్థులకు వైద్యశిబిరం నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో అనంతగిరి ప్రధాన వైద్యాధికారిణి డా. జ్ఞానేశ్వరి పలు రకాల వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తీసుకునే ముందు కాళ్ళు, చేతులు శుభ్రపరచుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి సుబ్బారావు, హెల్త్ ఎక్స్టెన్షన్ అధికారి నరసింగరావు, హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణరావు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యం

విశాలాంధ్ర-జి.మాడుగుల : తల్లిపాలతోనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సీడీపీవో సువర్ణమ్మ పేర్కొన్నారు. తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జి.మాడుగుల మండలం చిన్నబండవీధి సెక్టార్ లక్కులు, బంధవీధి సెక్టార్ కె.కోడాపల్లిలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తలిపాల యొక్క ఆవశ్యకతను వివరించారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్వైజర్లు ఎస్.విజయలక్ష్మి, ఎస్.సత్యవతి, ఎం. లక్ష్మీ పాల్గొన్నారు.

వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-జిమాడుగుల: సులభం పంచాయతీ ఎస్ పెదబయలు గ్రామంలో ఎంపీపీ పాఠశాల స్కూలు ఆవరణలో స్థానిక సర్పంచ్ ఐసరం హనుమంతరావు ఆధ్వర్యంలో జిమాడుగుల వైద్య సిబ్బందితో శుక్రవారం వైద్య శిబిరం నిర వ్హహించారు, ఎపిడిమిక్స్ సీజన్ కావడంతో పలు వ్యాధుల వ్యాపించే అవకాశం ఉందని ముందుగా గుర్తించి వైద్య శిబిరాన్ని చేసినట్టు ఆయన తెలిపారు పలువురికి రక్త పరీక్షలు చేసి తగు మందులను రోగులకు అందజేశారు.

హిట్ అండ్ రన్ బాధితులు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా రెవెన్యూ అధికారి కేశవనాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: హిట్ అండ్ రన్ (గుర్తు తెలియని వాహనాలు ఢీకొన్న) కేసులలో బాధితులు పరిహారం కొరకు ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా రెవిన్యూ అధికారి జె. కేశవనాయుడు తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో ఆయన చాంబరులో రెవిన్యూ, పోలీసు అధికారులు, బాధితులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హిట్ అండ్ రన్ కేసులలో మరణించిన వారి కుటుంబీలకు రెండు లక్షల రూపాయలు, తీవ్రంగా గాయపడిన వారికి యాబదివేల రూపాయలు పరిహారం అందించబడుతుందని తెలిపారు. కావున వెంటనే క్లెయిం కొరకు ధరఖాస్తుచేసుకోవాలని తెలిపారు. క్లెయిం చేసుకొను విధానంపై అవగాహన కల్పించారు. తరువాత వాహనం గుర్తించినట్లయితే ఇన్సూరెన్స్ కూడా క్లెయిం చేసుకొనవచ్చునని, చాలామంది బాధితులు ఇన్సూరెన్స్ క్లెయిం చేయుటకు వీలుపడదనే ఉద్దేశంతో హిట్ అండ్ రన్ కేసులలో భాదితులకు కేంద్రప్రభుత్వం అందించే పరిహారం క్లెయిం చేయుటకు ముందుకురావడం లేదని, ఇన్సూరెన్స్ క్లెయింనకు, ప్రస్తుతం అందిస్తున్న పరిహారం నకు సంబంధం లేదని కావున హిట్ అండ్ రన్ కేసులలో బాధితులందరూ ఈ పరిహారం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు కె.హేమలత, వి.వి. రమణ, చినమేరంగి సి. ఐ. బి.మంగ రాజు, పార్వతీపురం టౌన్ ఎస్.ఐ. కె. ప్రయోగ మూర్తి పార్వతీపురం, టౌన్ ఎస్.ఐ. బి. సంతోషి, హిట్ అండ్ రన్ కేసులో చనిపోయిన కొమరాడ మండలం కోటిపాం గ్రామానికి చెందిన వేసముల ధర్మ చెల్లెలు వేసముల ప్రశాంతి, పార్వతీపురం పట్టణం వై.కె.ఎం. కాలనీకి చెందిన చందక సూర్య ప్రకాష్ బార్య చందక రాజేశ్వరి పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ కే దినమయ్య అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా కురుపాం నియోజకవర్గం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీవో కార్యాలయం వద్ద కొబ్బరి మొక్క నాటి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని ఆమె అన్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతున్న సమయంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాఠశాల భవనాలు పూర్తిగా శిధిలావస్థలో చేరుకొని వర్షాలకి పెచ్చులూడి పడుతున్నాయని, విద్యార్థులు ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని చదువుకోవలసి వస్తుందని వాటి స్థానంలో కొత్త భవనాలు మంజూరు చేయాలని కోరారు. గుమ్మలక్ష్మీపురం సర్పంచ్ బిత్తాడ గౌరీ శంకర్ మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం జనాభా ఎక్కువ, వాటర్ ట్యాంక్ చిన్నగా ఉండడం వలన ప్రజలు మంచినీరుకు చాలా ఇబ్బంది పడుతున్నారని, కనుక అందరికీ సరిపడే వాటర్ ట్యాంక్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే జగదీశ్వర్ కి కోరారు. భద్రగిరి ఆసుపత్రిలో రోగులకు సరైన మందులు అందుబాటులో ఉంచాలని. వేగంగా కొత్త భవనం పూర్తి చేయాలని కోరారు. కస్తూరిబాయ్ ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని కోరారు. ఏ ఈ ఏ అప్పారావు మాట్లాడుతూ రోడ్లు, భవనాలు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండలంలో నిధులు పుష్కలంగా ఉన్నాయి. త్వరలో వాటిని కూడా మొదలు పెట్టి పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జగదీశ్వరి, ఎంపీపీ దీనమయ్య, ఎంఈఓ చంద్రశేఖర్, ఏఈ అప్పారావు, జెడ్పిటిసి రాధిక, బీసీ డైరెక్టర్ జి గిరిబాబు, ఎంపీటీసీలు, సర్పంచులు అన్నీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

నిడగల్లు, ఇప్పలవలస క్వారీలపై ఎమ్మెల్యే ఆగ్రహం : మూసివేతకు ఆదేశాలు

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని నిడగల్లు, ఇప్పలవలస గ్రామరెవెన్యూ పరిధిలోఉండే రెండుక్వారీలు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించడంలేదని వాటిపై ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు క్వారీల్లో రికార్డులను క్వారీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అన్ని అంశాలపై ఆరా తీశారు. పొల్యూషన్, లేబర్ ఇన్సూరెన్స్, గ్రీనరీ, తదితర అంశాలకు సంబంధించి ధ్రువీకరణ పత్రాలతో పాటు నియమ నిబంధనలు వారం రోజుల్లో పూర్తిచేయించాలని అక్కడే ఉన్న మైన్స్ ఏడి శ్రీనివాసరావును ఆదేశించారు. అన్నినియమాలు పూర్తి చేసేవరకు రెండు క్రషర్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశించారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పర్యవేక్షించిన తర్వాత తాను వచ్చి చూస్తానని తెలిపారు.ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు క్వారీలు, క్రషర్లు నిర్వహిస్తే ప్రజలకు కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తవని ఆయన తెలిపారు. ఆయనతోపాటు మండల టిడిపినాయకులు వేణుగోపాల నాయుడు, అరవింద్ కుమార్,సూర్యనారాయణ, తాతబాబు, వెంకటరమణ, లక్ష్మణరావు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం : సీపీఐ

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్ : ఎస్సీ వర్గీకరణపై దేశ ఉన్నత న్యాయస్థానం సుప్రీమ్ కోర్టు తీర్పు హర్షణీయమని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట జీవన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సూరయ్య హర్షం వ్యక్తం చేశారు. పట్టణములో ఎస్సీ యువకులతో కలిసి సమావేశం నిర్వహించారు.ఎస్సీలను ఏబిసిడిలుగా వర్గీకరించాలని విషయము భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) గతం నుండి చెబుతుందని అన్నారు. సిపిఐ జాతీయస్థాయిలో ఎస్సీ వర్గీకరణ అంశంపై ఏకాభిప్రాయంతో ఉందన్నారు. ఇన్నాళ్ల తర్వాత ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు పట్ల సిపిఐ పార్టీగా వర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. దశాబ్దాల నిరీక్షణ తర్వాత ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు విలువరించింది అన్నారు, 2004లో ఎస్సీ వర్గీకరణ పై ఇవి చిన్నయ్య తీర్పునుకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల విస్తృత రాజ్యాంగ ధర్మాసనం పక్కన పెట్టిందన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను సమర్థించిందన్నారు. ఒకే కులంలో వర్గీకరణ రాజ్యాంగం అనుమతిస్తుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని పేర్కొన్నారు, వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందంటూ తీర్పు విలువరించింది అన్నారు, సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు రిజర్వేషన్‌పై రాష్ట్రాలకు అధికారం కలిపించడానికి సిపిఐ స్వాగతిస్తుందని అన్నారు. అదే సమయంలో ఎస్సీల్లో ఉన్న అన్ని ఉప కులాలకు న్యాయం జరగాలని బలంగా కోరుకుంటున్నామన్నారు. ఈ తీర్పును సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు బదలాయించిందని అన్నారు. ఎస్సీల వర్గీకరణ ఎస్సీలో ఉన్న అన్ని ఉప కులాలకు న్యాయం చేకూర్చేవిధంగా సుప్రీంకోర్టు తీర్పును అమలుపరిచే విధంగా దేశములో ఉన్న ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో ముందుకు వెళ్లాలని కోరారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణతకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

విశాలాంధ్ర-బలిజిపేట : పదవతరగతి చదువుతున్న విద్యార్థులందరూ శతశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారిబి1, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అడాప్షన్ ఆఫీసర్ సామల సింహాచలం అన్నారు. శుక్రవారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి, ఉపాధ్యాయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పదో తరగతిలో విద్యార్థులందరూ మంచి మార్కులతో పాస్ అయ్యేవిధంగా ఇప్పటినుంచే ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారు ప్రగతి సాధించేలా ప్రతీ సబ్జెక్ట్ ఉపాధ్యాయుడు తగిన ప్రణాళిక తయారు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, జిల్లా వ్యాప్తంగా అన్ని హై స్కూల్స్ కు ప్రత్యేక అధికారులను నియమించారని, కలెక్టర్ ఆదేశాల మేరకు తాను స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల అడాప్షన్ అధికారిగా పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఈవో తెలిపారు. ఇదే సందర్భంగా త్వరలో జరగనున్న ఎస్ఎంసి ఎన్నికల ఏర్పాట్లపై హెచ్ఎం పి శ్రీనివాసరావుతో చర్చించి తగు సూచనలు చేశారు. ఓటరు జాబితా లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ ఎం పైడపునాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న టేకు కలప స్వాధీనం

విశాలాంధ్ర-కురుపాం : ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బొలేరో వ్యాన్‌లో తరలిస్తున్న టేకు కలపను మొండెం ఖల్ సెక్షన్ పరిదిలో స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.సింహాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం నుండి పాలకొండ తరలిస్తుండగా పాలకొండ రహదారిలో కలపతో పాటు వ్యాను పట్టుకుని కురుపాం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయానికి తరలించామని తెలిపారు అయితే అది రైతు వద్ద కలపే అయినప్పటికీ అటవీశాఖ అధికారులు అనుమతి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని అనుమతి పత్రాలు లేనందువలన పట్టుకొని అపరాదరుసు వేయడం జరిగిందని అపరాధ రుసుము చెల్లించితే తిరిగి వారి కలపను వారికి అప్పగించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తహశీల్దార్ల పోస్టింగులు మారుస్తూ రెండోసారి కలెక్టర్ ఉత్తర్వులు

విశాలాంధ్ర - పార్వతీపురం : మన్యం జిల్లాలో 20వంది తహశీల్దార్లకు పోస్టింగులు కేటాయిస్తూ జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ ఉత్తర్వులు గతనెల 31న జారీచేసిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికలదృష్ట్యా వివిధజిల్లాలకువెళ్లిన తహశీల్దార్లు తిరిగి జిల్లాకు రావడంతోవారికి పోస్టింగ్ ఉత్తర్వులు అందజేశారు. మరలా రెండోసారి శుక్రవారంనాడు కొన్నిమార్పులు, చేర్పులు చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు. తాజాఉత్తర్వులు ప్రకారం పార్వతీపురం తహశీల్దారుగా పి.సోమేశ్వరరావు, సీతానగరం తహశీల్దారుగా జె.రాములమ్మ, బలిజిపేట తహశీల్దారుగా జి.వి.జనార్థన్, భామిని తహశీల్దారుగా ఆర్.ఉమామహేశ్వరరావు, సీతంపేట తహశీల్దారుగా పి.అప్పలరాజు, పాచిపెంట తహశీల్దారుగా డి.రవి, కురుపాం తహశీల్దారుగా ఎం.రమణమ్మ, పాలకొండ తహశీల్దారుగా ఆర్.బాలమురళీకృష్ణ, గరుగుబిల్లి తహశీల్దారుగా, కొమరాడ తహశీల్దారుగా ఆర్ రమేష్ కుమార్, గుమ్మలక్ష్మి పురం తహశీల్దార్‌గా ఎన్.అప్పారావు, జియ్యమ్మ వలస తహశీల్దారుగా డీవీ సీతారామయ్యలను నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

వీఆర్యేలకు రాత్రి విధులు రద్దు చేయాలి

వీఆర్యేల సంఘం మన్యం జిల్లా అధ్యక్షుడు ఈశ్వర్

విశాలాంధ్ర - కురుపాం : వీఆర్ఏల నైట్ డ్యూటీలను వెంటనే ఉపసంహరించాలని మన్యం జిల్లా వీఆర్ఏల సంఘ అధ్యక్షులు జి. ఈశ్వరరావు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు .శుక్రవారం ఆయన మాట్లాడుతూ వీఆర్ఏల పై రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా మోపిన నైట్ డ్యూటీలను ఉపసంహరించుకోని నిలుపుదల చేసేలోపు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలని, భద్రత కల్పించాలని మహిళలతో రాత్రి పూట డ్యూటీలు వెంటనే ఆపి తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధంగా మన రాష్ట్రంలో కూడా పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగష్టు 3వ, తేదీ స్థానిక ఎంఆర్ లకు ఆగష్టు 6న ఆర్ డి ఓ లకు, 9న జిల్లాకలెక్టర్లకు ఆగష్టు 14,15 తేదీలలో మంత్రులు, ఎంఎల్ఎ లకు రాయబారాలు నిర్వహించే కార్యక్రమానికి వీఆర్ఏ లందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విశాలాంధ్ర పేజి : 2
అల్లూరి సీతారామరాజు - పార్వతీపురం మన్యం
శనివారం 3, ఆగస్టు 2024

గురుకులాలకు సరుకులు సప్లైకి టెండర్లు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ పరిధిలో గల 12 గురుకుల పాఠశాల లు మరియు కళాశాలకు సంబంధించి కాయగూరలు పళ్ళు స్వీట్స్ చికెన్ సప్లై చేయుటకు ఐటీడీఏ ఆధ్వర్యంలో శుక్రవారం టెండర్లు నిర్వహించగా 17 మంది సప్లై దారులు పాల్గొన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా నాణ్యమైన సరుకులు సప్లై చేసే వారిని ఎంపిక చేయుటకు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి టి రాహుల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టెండర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఏపీవో వెంకట గణేష్, డిడి అన్నదొరై, డిప్యూటీ ఈవో నారాయడు, ఏ టి డబ్ల్యూ ఓ మంగ వేణి, కళాశాల ప్రిన్సిపాల్ మరియు టెండర్ దారులు పాల్గొన్నారు.

ముర్రుపాలే శిశువుకు శ్రీరామరక్ష

చింతపల్లి : గర్భిణీలు, బాలింతలు పుట్టిన శిశువులకు వెంటనే ముర్రుపాలు అందించి, ఆ శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెంపొందేలా ప్రతి మహిళా దోహదపడాలని ఐసిడిఎస్ సిడిపిఓ జి వి రమణి అన్నారు. ఆగస్టు ఒకటి నుండి 7వ తదీ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. మండలంలోని 254 అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా శుక్రవారం కొమ్మంగి పంచాయతీ కొలపరి అంగన్వాడీ కేంద్రంలోనూ, తాజంగి, అన్నవరం సెక్టర్ లలోనూ అదేవిధంగా మరికొన్ని అంగన్వాడి కేంద్రాల వద్ద తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని ఆయా సెక్టార్ల సూపర్వైజర్ల ఆధ్వర్యంలో అంగన్వాడీలు, ఆశాలు, వైద్య సిబ్బందితో కలసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె సూపర్వైజర్లు, అంగన్వాడీలు, విద్యార్థులతో కలసి తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం గర్భిణీలు, బాలింతలతో సమావేశమైన ఆమె తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. గర్భం దాల్చిన నాటి నుంచి మహిళలు గర్భంలోని శిశువు ఆరోగ్యంగా జన్మించేందుకు అవసరమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీల ద్వారా ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు గర్భిణీల యొక్క బరువు చూడడం జరుగుతుందన్నారు. అందుకు తగినట్లుగా పౌష్టికాహారాన్ని అందిస్తున్నట్లు వివరించారు. నెలలు నిండిన గర్భిణి సుఖ ప్రసవం జరిగి, శిశువు జన్మించిన వెంటనే బాలింతలు, పుట్టిన శిశువుకి మొదటగా వచ్చే ముర్రుపాలు త్రాగించాలన్నారు. ఈ ముర్రు పాలే శిశువుకు శ్రీరామరక్ష అన్నారు. జీవిత కాలంలో వారు వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉండగలుగుతారన్నారు. అంతటి శక్తివంతమైన తల్లిపాల విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఇతరులకు సైతం ఆ విషయాన్ని చెప్పగలిగేలా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. శిశువులకు ఇతర పానీయాలు పట్టడం వలన వ్యాధి నిరోధక శక్తి లేకపోవడమే గాక ఇతర రుగ్మతలకు గురయ్యే ప్రమాదం లేకపోలేదని ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇటువంటి వాటిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గర్భిణీ, బాలింత గర్భస్థ శిశువు పట్లనే గాక జన్మించిన శిశువు పట్ల కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ ఏసీడిపిఓ రామలక్ష్మి, సూపర్వైజర్లు షేక్ గౌహరన్నీషా, విజయ కుమారి, సత్యవతి, అప్పల నరస, గౌరీ, వైద్య సిబ్బంది, అధిక సంఖ్యలో అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అరకులోయ : తల్లిపాలు పిల్లలకు అమృతంతో సమానమని

పుట్టినప్పుడు నుండి ఆరు నెలలు వరకు తల్లిపాలు పిల్లలకు ఎంతో మేలు చేకూరుస్తాయని గన్నేల పీహెచ్సి డాక్టర్ కమల కుమారి అన్నారు. తల్లిపాలు వారోత్సవాల సందర్భంగా శుక్రవారం అరకులోయ మండలంలోని గన్నెల పీహెచ్సీ సిబ్బంది ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాల్గొన్న గన్నెల పిహెచ్ సి డాక్టర్ కమలకుమారి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు పట్టించాలని ఈ పాలలో కొలెస్ట్ర అను వ్యాధి నిరోధక శక్తికి సంబంధించినటువంటి విటమిన్స్ ఉంటాయని, సిజేరియన్ చేయించుకున్న వారిలో కూడా ఈ తల్లి పాలు పట్టించాలని వీటితోపాటు ఆరు నెలల వరకు వీనింగ్ ఫుడ్ తినిపించాలని బిడ్డ ఎదుగుదలకు ముఖ్యంగా ఉపయోగపడతాయన్నారు. ఈనెల 8వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను గర్భిణులు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. సిడిపిఓ శారద మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి కేంద్రం పరిధిలో తల్లిపాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మూర్తి, అంగన్వాడి ఆశా కార్యకర్తలు తదితరులున్నారు.

పాడేరు : డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని గొందూరు అంగన్వాడీ టీచర్ చిన్నారి అన్నారు. ఆగస్టు 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా పాడేరు

మండలం గొందూరు గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను వాటి ఉపయోగాలను తల్లులకు అవగాహన పరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమృత తుల్యమైన తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ఏటా ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, నవజాత శిశువులకు తల్లిపాలే శ్రేష్టమన్నారు. తల్లీబిడ్డల శ్రేయస్సుకు తల్లిపాల వినియోగం ఎంత అవసరమో వివరించారు. పుట్టిన బిడ్డకు మొదటి గంటలోనే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరు నెలలు తల్లిపాలు శ్రేష్టమన్నారు. డబ్బాపాలు వద్దు తల్లిపాలు ముద్దు అనే నినాదంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎనేమ్ విజయలక్ష్మి, సీహెచ్ దుర్గ భవాని, హెల్త్ అసిస్టెంట్, బి ఎలీషా రావు, ఆశ వర్కర్స్, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

వీరాఘటం : మండలంలోని తల్లిపాలు వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రం తోపాటు గాదిలంక, కంబరవలస, కంబర తదితర గ్రామాల్లో తల్లిపాలు ఆవశ్యకతపై గర్భిణీలకు, బాలింతలకు, సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఓ.శాంతకుమారి, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎన్ రాజేశ్వరి, ఏఎన్ఎంలు, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

కురుపాం : తల్లిపాలు బిడ్డకు రోగనిరోధక శక్తి నిచ్చే దివ్య ఔషధం అని ఐసిడిఎస్ సూపర్ వైజర్ జానకమ్మ అన్నారు. శుక్రవారం

మండలంలోని నీలకంఠాపురం పంచాయతీ లో తల్లిపాలు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ఆవశ్యకత గూర్చి వివరించారు. అనంతరంఅవగాహన ర్యాలీ నిర్వహించారు గర్భిణీలు బాలింతలకు పుట్టిన బిడ్డకు ముర్రుపాలే మొదట టీకాగా పనిచేస్తుందని అంతేకాకుండా రోగ నిరోధక శక్తి పెంపొందించే గుణాలు అధికంగా ఉంటాయని కావున తల్లిపాలే బిడ్డలకు పెట్టాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్టర్ పరిధిలో అంగన్వాడీలు , వైద్య సిబ్బంది గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

జీకే వీధి : మండలంలో దేవరపల్లి అంగన్వాడీ సెంటర్ లో శుక్రవారం తల్లి పాల వారోత్సవాలు సందర్భంగా గర్భిణీ బాలింతలకు తల్లి పాలు ప్రాముఖ్యత గురించి సిడిపిఓ లక్ష్మీదేవి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు పుట్టిన వెంటనే పట్టించలని ఆ బిడ్డకు మొట్టమొదటివ్యాధి నిరోధక టీకాగా పనిచేస్తుందని, శిశువు యొక్క ఆరోగ్యాన్ని రక్షిస్తుందని, అంతేకాకుండా తల్లిపాలు ఉత్పత్తి ప్రక్రియ వేగవంతం అవుతుందని ఆమె తెలియజేశారు. పీల్లల తల్లులకు తీసుకోవలసని పోషక ఆహారం మరియు జాగ్రతల గురించి సూచించడం జరిగింది. పుట్టిన వెంటనే తల్లిపాలు ఇవ్వటం వలన ప్రసావా అనంతరం రక్తస్రావం తగ్గుతుందనీ తల్లి పిల్లల అనుబంధం పెరుగుతుందని ఆమె తెలిపారు. తక్కువ బరువులో శిశువు పుట్టినప్పుడు తల్లిపాలు కొద్దికొద్దిగా తాగించాలన్నారు. అలాగే గర్భవతిని స్త్రీని శ్రీమంతం వేడుక వేడుక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు డి.వలసమ్మ, డి మోహిని, అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లులు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముర్రుపాలతో వ్యాధి నిరోధక శక్తి : సిడిపిఓ లక్ష్మి

విశాలాంధ్ర-గంగవరం : అప్పుడే పుట్టిన బిడ్డకు అరగంటలోపు ముర్రు పాలు పట్టించడం ద్వారా వారిలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందని సిడిపిఓ లక్ష్మి అన్నారు. తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నెల్లిపూడి ఏటిపల్లి గ్రామాల్లో జరిగిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లుల నిర్దేశించి ఆమె మాట్లాడుతూ ఈనెల 1 నుంచి 7వ తేదీ వరకు తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. బిడ్డకు తల్లిపాలు చేసే మేలును వివరించారు. బాలింతలు అన్నిరకాల పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల బిడ్డకు సమృద్ధిగా పాలు అందుతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్దిదారులకు టిహెచ్ఆర్ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వి. జయలక్ష్మి, ఏఎన్ఎం సత్యవతి, మహిళ సంరక్షణ కార్యదర్శిలు వెంకటలక్ష్మి, కుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

23శాకాంబరి వేషధారణలో దర్శనమిచ్చిన గ్రామ దేవత ముత్యాలమ్మ

విశాలాంధ్ర-చింతపల్లి : చింతపల్లి గ్రామ దేవత, మన్య ప్రాంత ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారు శుక్రవారం భక్తులకు శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ అమ్మవారి కమిటీ సభ్యులు, భక్తులు, అమ్మవారిని ప్రత్యేక అలంకరణలతో పూజలు నిర్వహించి భక్తజనానికి ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొని ముత్యాలమ్మ అమ్మవారిని శాకాంబరి వేషధారణలో తిలకించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గెడ్డలను దాటుకుంటూ పింఛన్ల పంపిణీ

పెదబయలు : గురువారం, శుక్రవారం పింఛన్ల పంపిణీలో భాగంగా పెదబయలు మండలంలో గిన్నెలకోట జామిగూడ ఇంజరి గ్రామ పంచాయతీలలో సుమారుగా 20 గ్రామాలకు వెళ్ళుటకు ఇటీవలే కురిసిన వర్షాల కారణంగా గెడ్డలు వాగులు పొంగి ప్రవేశిస్తుండటంతో దాటుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడడంతో సచివాలయ సిబ్బంది ప్రాణాలకు తెగించి గెడ్డలను దాటుకుంటూ ఆయా గ్రామాలకు చేరుకుని గిరిజనులకు పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యంగా గిన్నెలకోట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సుమారు 9 గ్రామాలు గెడ్డకు అవతల వైపు ఉండటం వలన గిన్నెలకోట గ్రామ సచివాలయ సిబ్బంది గెడ్డకు అవతల వైపు ఇగతల వైపు ఒక తాడును ఏర్పాటు చేసుకొని తాడు సహాయంతో ప్రాణాలకు తెగించి గెడ్డ దాటి ఆయా గ్రామాలకు చేరుకొని పింఛన్ల పంపిణీని సక్రమంగా నిర్వహించారని స్థానిక ఇన్చార్జి ఎంపీడీవో ఎల్ పూర్ణయ్య తెలిపారు అదేవిధంగా జామిగూడ గ్రామపంచాయతీకి సంబంధించి సుమారు 6 గ్రామాలు గెడ్డకు అవతల ఉండటం వలన సచివాలయ సిబ్బంది స్థానిక గిరిజనుల యొక్క సహాయంతో గెడ్డల్ని దాటి ఆయా గ్రామాలకు వెళ్లి పింఛన్లు పంపిణీ సక్రమంగా నిర్వహించారని విషయం తెలుసుకున్న రాష్ట్ర అధికారులు జిల్లా అధికారులు సంబంధిత సచివాలయ సిబ్బందికి ప్రశంసించరని ఎంపీడీవో పూర్ణయ్య తెలిపారు ప్రాణాలకు తెగించి గేడ్డలు దాటుకుంటూ వచ్చి తమకు పెన్షన్ సమ్మెను

అందించడం పట్ల గిరిజనులు ఆనందం వ్యక్తం చేశారు.

పిల్లల కోసం కొంత సమయం కేటాయించండి

తల్లిదండ్రులకు సరస్వతీ విద్యాపీఠం ప్రాంత శైక్షిణిఖ ప్రముఖ్ కోవెల శ్రీనివాస ఆచార్యులు పిలుపు

విశాలాంధ్ర-సాలూరు : ప్రతి తల్లి, తండ్రి తమ పిల్లల భవిష్యత్ కోసం ప్రతీ రోజు కొంత సమయం కేటాయించాలని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించడంలో తల్లి తండ్రుల పాత్రకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్న విషయాన్ని గుర్తించాలని శ్రీ సరస్వతీ విద్యా పీఠం ప్రాంత శైక్షిణిఖ ప్రముఖ్ కోవెల శ్రీనివాస ఆచార్యులు అన్నారు. గత రెండు రోజులగా పార్వతీపురం మన్యం జిల్లాల్లో పార్వతీపురం, పాచిపెంట, మామిడిపల్లి గ్రామాల్లో ఉన్న శ్రీసరస్వతీ శిశు మందిరాల విద్యార్థులు, వారి తల్లి తండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులతో వేరు, వేరుగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస ఆచార్యులు విద్యార్థుల తల్లి తండ్రులతో మాట్లాడుతూ విద్యార్థి సమగ్ర వికాసానికి శిశు మందిరాలు కృషి చేస్తున్నాయన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న 26వేల శిశు మందిరాలు ప్రభుత్వ సిలబస్ తో పాటు సదాచారం అనే పాఠ్యాంశాన్ని బోధించడం ద్వారా విద్యార్థుల్లో

నైతిక విలువలను పెంపొందిస్తున్నాయన్నారు. అయితే విద్యార్థి సర్వాంగీణ వికాసానికి శిశు మందిరాల ఆచార్యులతో పాటు తల్లిదండ్రులు సైతం తమ వంతు పాత్రను పోషించాలన్నారు. అందుకు మొదట ప్రధాన మంత్రి మోడీ ఇచ్చిన పిలుపు మేరకు డిజిటల్ ఫాస్టింగ్ విధానాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సాయంత్రం పూట టీవీని ఆన్ చెయ్య కూడదని, మొబైల్ వాడకాన్ని తగ్గించాలన్నారు. అదేవిధంగా విద్యార్థికి సమాజాన్ని, బంధువులను పరిచయం చేయటం, వారితో ఎలా మెలగాలో చెప్పటం, వారంలో ఒకసారి గుడికి, ఇతర క్షేత్రాలకు తీసుకువెళ్లి మన ఆచార, వ్యవహారాలను నేర్పించాలన్నారు. అలాగే నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలలు తరచూ నిర్వహించే పోషకులు సమావేశాల (పేరెంట్స్ మీటింగ్)స్థానంలో పోషకుల శిక్షణా తరగతులను నిర్వహిస్తామని, అందరూ విధిగా పాల్గొని తాము చెప్పేవి విని ఆచరించాలన్నారు. అప్పుడే మన లక్ష్యం నెరవేరుతుందని, సమాజానికి ఉత్తమ పౌరులను అందించిన వారమవుతామన్నారు. తదుపరి ఆయా పాఠశాలల్లో జరిగిన కమిటీ సభ్యుల సమావేశాల్లో సభ్యుల సందేహాలకు బదులిస్తూ, శిశు మందిరాల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై దిశా, నిర్దేశం కావించారు. విజయనగరం విభాగ్ కార్యదర్శి బాలి విశ్వేశ్వరరావు, జిల్లా సేవా ప్రముఖ్ పొట్నూరు రమణ, కరణం శంకర రావు, మంచిపిల్లి శ్రీరాములు, మురళి, త్రిపురాన రంగారావు, పూసర్ల కనకరాజు, సువ్వాడ రామకృష్ణ, పెద్దింటి మాధవరావు, డొంక ఈశ్వరరావు, డొంక అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సెంటర్‌ను సర్పంచ్ సరోజిని సందర్శన

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీలో గల సచివాలయం లోని అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం సర్పంచ్ పునేం. సరోజిని సందర్శించి, సమస్యలను అంగన్వాడీ టీచర్ను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపుకు గురైన గ్రామాలు పునర్వాస కేంద్రాలు రేఖపల్లిలోకి రావటంతో ఒకపక్క వరదలు మరోపక్క వర్షాలతో రేఖపల్లి పంచాయతీ గ్రామ ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని పంచాయతీలోని అంగన్వాడి కేంద్రలలో పిల్లల పోషక ఆహారం ఎలా ఇస్తున్నారని వారికి అన్ని వసతులు కల్పించారా లేదో అని తెలుసుకున్నారు, వరద బాధితులతో పాటుగా పిల్లలు ఉన్నారని వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పిల్లలను అంగన్వాడి సెంటర్లో ఉంచి కావలసిన పోషక ఆహారం ఇవ్వాలని పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాలని ఆమె సూచించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా, అంగన్వాడి టీచర్ అంగన్వాడి

విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్కూళ్ల అనుమతులకు, రెన్యువల్ కోసం ముడుపులు

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలోని వివిధ మండలాల్లో నడుస్తున్న ప్రభుత్వ గుర్తింపుపొందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల గుర్తింపు రెన్యువల్ కోసం విద్యాశాఖఅధికారులు ముడుపులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సర్వీసు సంస్థల ఆధ్వర్యంలో కూడా నడుస్తున్న గుర్తింపు పొందిన పాఠశాలలు యాజమాన్యాల నుంచి కూడా రెన్యువల్ రికాగ్నైజేషన్ కోసం చెల్లింపులు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపడితే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని చెప్పవచ్చు. ఉన్నతాధికారుల పేరిట సిబ్బంది కూడా దీనిపై అత్యుత్సాహం చూపుతూ రోజుల తరబడి తిప్పుతూ వారికి చెల్లింపులు పూర్తయితే అనుమతులు ఇస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది.

బాధితురాలకు న్యాయం చేయాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక విజయరామరాజు కాలనీలో నివాసం ఉంటున్న వంగర సత్య అనే మహిళను స్థానిక వివేకానంద కాలనీకి చెందిన ముక్కు పవన్ కుమార్ మోసం చేయడంతో ఆమె గురువారం బ్లేడుతో మెడ చేతులు కోసుకోవడం జరిగిందని మోసం చేసిన వ్యక్తి ముక్కు పవన్‌కుమార్‌పై విచారణ జరిపి బాధిత మహిళకు న్యాయం జరిగేలా పోలీసులు చొరవ తీసుకోవాలని సిపిఎం నాయకులు గొర్లి. వెంకటరమణ అన్నారు. శుక్రవారం బాధిత మహిళను ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నేరడబిల్లి గౌరీ బుర్లి వెంకటేశు పాల్గొన్నారు.

బందెలదొడ్డి వేలం పాట

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి పంచాయతీలో గల రేఖపల్లి బందెల దొడ్డి నిర్వహణకు వేలంపాట శుక్రవారం నూతన సచివాలయ ఆవరణలో సర్పంచ్ పూనం సరోజిని ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈ సారి కూడా వేలం నిర్వహించడం జరిగిందని ఈ సారి అధిక ధర పలికినట్లు ఆమె అన్నారు. ఇందులో రేఖపల్లి గ్రామస్తులు ,పెద్దలు పాల్గొన్నారని, వేలం పాటను రేఖపల్లి గ్రామానికి చెందిన చీమల వెంకన్న దక్కించకున్నారని ఆగస్టు10 తారీకు నుండి సదరు పాట దారుడు నిర్వాణ చేపట్టాలని నిర్ణయించటం జరిగినదని అన్నారు. ఒక్క గేదెకు మూడు వందల రూపాయలు,ఎద్దుకు రెండు వందల రూపాయలు, దూడకు వంద రూపాయలు, మేక.గొర్రె లకు. యాభై రూపాయలు గా తీర్మానం చేయటం జరిగినదాని అన్నారు. పశువుల రైతులు తమ పశువులను వదిలిపెట్టకుండా కాపుకాయలని, పశువులు వదలడం వల్ల రైతులు వ్యవసాయదారులు చాలా ఇబ్బందులు పడతారని పశువులు యజమానులు కాపు దారులను పెట్టుకొని కాపు కాయించు కోవాలని పశువులను విడిచి పెట్టొద్దని ఆమె అన్నారు. ఈకార్యక్రమం లో సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ, వైసిపి నాయకులు, సచివాలయం కార్యదర్శి శివ ప్రసాద్, సచివాలయం సిబ్బంది. రైతులు తదితరులు పాల్గొన్నారు.

సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడిని సాధించండి

అగ్రికల్చర్ డివిజనల్ అధికారి కాశీ విశ్వనాథ్ చౌదరి

విశాలాంధ్ర-దేవీపట్నం : వరి నాట్లులో పూర్తిగా నిమగ్నమై ఉన్న రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి తగు సూచనలు సలహాలు అందించారు. శుక్రవారం మండలంలో వ్యవసాయశాఖ ద్వారా 90% రాయితీ పైన విత్తనాలు పంపిణీ చెయ్యడం జరిగింది. ఈ విత్తనములు మొలక శాతం 95 శాతం ఉంది. జూలై ఆఖరు వారం లో ఉడ్చిన 1318 రకం శరభవరం, రావిలంక, ఇందుకూరుపేటలో పరిశీలించడం జరిగింది. వర్షాలు మరియు మబ్బులు తో కూడిన వాతావరణం ఉండడంవల్ల 1318 రకం తేరుకుని పిలకలు పెట్టడానికి ఆలస్యం అవుతుంది అని సహాయ వ్యవసాయ సంచాలకులు కాశీ విశ్వనాథ్ చౌదరి రైతులకు వివరించారు. మొక్క తేరుకున్న తర్వాత బూస్టర్ డోస్ 20కేజీ యూరియా లేదా నీటి లో కరిగే 19-19-19 ఏకరాకి 1కేజీ చొప్పున వాడాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ, టీడీపీ పార్టీ మాజీ నీటి సంఘం అధ్యక్షుడు కీర్తి గంగరాజు. రైతులు సిహెచ్. వీరశివాజీ. బురమ్మ.సంకురమ్మ వ్యవసాయ అధికారి, ఏఈఓ, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ పాలకొండలో నిరసన, మానవహారం

విశాలాంధ్ర-పాలకొండ : ఎస్సీ వర్గీకరణ అంశంలో సుప్రీంకోర్టు తీర్పును పున:పరిశీలన చేయాలని కొన్ని కోట్లమంది ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలంవరించడం బాధాకరమని రాజ్యాంగ చట్ట వ్యతిరేకంగా ఈ తీర్పు ఉందని కులగనన జరగకుండా వర్గీకరణ సాధ్యం కాదని పాలకొండ డివిజన్ హెడ్ క్వార్టర్స్‌లో శుక్రవారం, దళిత నాయకులు ఎద్దు లిల్లీ పుష్పనాథం,నూతులపాటి భరత్ భూషణ్ రాజు,బత్తిన మోహన్ పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు, ఆంధ్రప్రదేశ్ మాల మహానాడు సంఘ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ దళిత ఉద్యోగ కుటుంబాలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఉద్యమాన్ని దేశస్థాయిలో తీసుకువెళ్తామని అమరావతిలో మాలల గర్జన సభ నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ అంశంపై న్యాయపోరాటం చేస్తామని సుప్రీంకోర్టు తీర్పును సవాల్ చేస్తూ అప్పీలకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు పాలకొండ ప్రెస్ క్లబ్ ప్రాంగణంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన అనంతరం యాలం కూడలిలో మానవహారం చేపట్టారు భవిష్యత్ కార్యాచరణ కొద్దిరోజుల్లో ప్రకటిస్తామని రాష్ట్ర నాయకత్వాన్ని అనుసరించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బబ్బురి గణేష్‌బాబు, దళిత యువసేన సభ్యులు రాకోటి వెంకటరావు, మడపల ప్రసాదరావు, తిర్లంగి ఉపేంద్ర, బి.గవరయ్య, యలగడ రాజు కుమార్ పొట్నూరు రమేష్, ఉద్యోగ సంఘాల సభ్యులు దళిత యూత్ అధికసంఖ్యలో పాల్గొన్నారు.

గేటువలసలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

విశాలాంధ్ర-అరకులోయ : అల్లూరి సీతారామరాజు జిల్లా అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ పరిధిలో గల గేటువలస గ్రామంలో శుక్రవారం ఉదయం గ్రామస్తులు సుంకర మెట్ట వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఇటీవల కుండపోత వర్షాలకు అపరిశుభ్రం ఎక్కడికక్కడ పేరుకుపోవడంతో ప్రాణాంతక వ్యాధులు విజృంభించే అవకాశం ఉన్నందున ప్రజల విజ్ఞప్తిని గుర్తించి సుంకరమెట్ట వైద్య సిబ్బంది గేటు వలస గ్రామంలో పారిశుద్ధ్య పనులు వేగవంతం చేపట్టారు. వీధుల్లోని మురికి కాలువల్లో ఉన్న చెత్తను తొలగించి శుభ్రం చేసారు. అలాగే గ్రామంలోని రహదారులపై నిలిచిన నీటిని తొలగించి దోమలు ఈగలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్ పౌడర్ చల్లారు. గ్రామంలో వీధులు రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్తను శుభ్రం చేసి తుప్పలను తొలగించారు. ఈ సందర్భంగా సుంకర మెట్ట పిహెచ్ వైద్య సిబ్బందులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక పారిశుద్ధ పనులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో పింగళి వెంకయ్య జయంతి

విశాలాంధ్ర-సీలేరు : జీకేవీధి మండలం సీలేరు జూనియర్ కళాశాలలో శుక్రవారం స్వాతంత్ర సమరయోధుడు జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం విద్యార్థులకు పింగళి వెంకయ్య పాత్రపై రచన పోటీలను నిర్వహించారు. అనంతరం ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి.శంకరరావు, పిఓ డి.శ్రీను, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కార దిశగా సత్వర చర్యలు

- మీకోసం లో 131 ఫిర్యాదులు స్వీకరణ
- కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర బ్యూరో- పాడేరు: ప్రజా సమస్యల సత్వరం పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశమందిరంలో ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, డి. ఆర్. ఓ బి. పద్మావతి తో కలిసి మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 131 ఫిర్యాదులను స్వీకరించారు. తాగునీటి సమస్యలు, రహదారుల నిర్మాణాలు, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు, భూ సమస్యలు, కళాశాలలు, పాఠశాలల ప్రవేశాలు కల్పించాలని ఎక్కువ ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిద శాఖలలో ఇంకా పరిష్కరించవలసిన సమస్యలను వెల్లడించారు. రెవెన్యూలో 105, ఇరిగేషన్ శాఖలో 6, పంచాయితీరాజ్ 1, డ్వామా 1, గృహ నిర్మాణ శాఖ 1, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో జి ఎస్ డబ్లూ ఎస్ 1, బి.సి. సంక్షేమశాఖలో 1 ఫిర్యాదులను పరిష్కారించాల్సి ఉందన్నారు. ఫిర్యాదుల పరిష్కారం ఎందుకు జాప్యం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను జాప్యంలో లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

మీకోసంలో స్వీకరించిన ఫిర్యాదులు : ప్రముఖ పర్యాటక కేంద్రా బొర్రా వద్ద నిలిచిపోయిన జిప్ లైనర్ తిరిగి పునరుద్దరించి స్థానిక సొసైటీకి నిర్వహణ బాధ్యతను అప్పగించాలని ఎం.టి.సి. కె. అరుణ, బొర్రా సర్పంచ్ జన్ని అప్పారావు, బ్రో అధ్యక్షులు రవి, పీసా అధ్యక్షులు దానియేలు తదితరులు ఫిర్యాదు చేసారు. అనంతగిరి మండలం పెదలబుబు పంచాయతీ బిస్టుంగుడ గ్రామానికి చెందిన కిల్లో చంద్రశేఖర్ పుట్టగొడుగులు పెంపకానికి రూ.3 లక్షలు రుణం మంజూరు చేయాలని వినతి పత్రం సమర్పించారు. పెదబయలు మండలం రూడకోట పంచాయతీ పెదకొండ గ్రామానికి రహదారి లేక ఇబ్బంది పడుతున్నామని రహదారి నిర్మించాలని పాంగి

మన్మధరావు, పి.గణపతి రావు కోరారు. అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ దాసరితోట గ్రామంలో మినీ అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని డి.నాగ మణి, కె. సీతమ్మ తదితరులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. హెచ్.పి.సి.ఎల్ సంస్థ స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వితరణ చేసిన అంబులెన్సును జిల్లా కలెక్టర్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంబులెన్సులోకి ఎక్కి అంబులెన్సులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి సి వి వి ఎస్. శర్మ, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జమాల్ భాషా, డి ఐ ఓ సాధన, ఐసిడి ఎస్ పిడి. సూర్య లక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇలు డి. వి. ఆర్. ఎం. రాజు, కె. వేణు గోపాల్, ట్రాన్స్కో ఇ ఇ అప్పారావు, డివిజనల్ పంచాయతీ అధికారి పి. ఎస్ . కుమార్, పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకులు నరసింహులు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీతపల్లి వాగుతో నాలుగు గ్రామాలకు వాగు కష్టాలు

నిత్యావసరాలకు, రాకపోకలకు అంతరాయం
ఆందోళనలో గిరిజనులు

విశాలాంధ్ర-దేవీపట్నం : మూడు మండలాలను తాగుతూ గోదావరి నదిలో కలిసే సీతపల్లి వాగు దేవీపట్నం మండలం లో వి రామన్నపాలెం పంచాయతీ వెలగపల్లి నుంచి వాగు దాటే గుంపెనపల్లి, లక్ష్మీపురం, వి రామన్న పాలెం గ్రామాలకు వర్షాకాలం లో వాగు కష్టాలు అన్నీ ఇన్నీ కాదు. కనీస సౌకర్యాలు లేని ఆ మూడు గ్రామాలకు వర్షాకాలంలో మరిన్నీ కష్టాలు ఆయా గ్రామాల గిరిజనులకు గుదిబండగ మారటం ఏటా ఆనవాయితేనే. కనీసం తాగున్నీరు కూడా అందని ఆ గ్రామాల్లో రవాణా సదుపాయాలతో విద్యుత్ అంతరాయం నిత్యావసరాలు దొరక్క గిరిజనులు నానా కష్టాలు పడటం ఆనవాయితీ. విద్యార్థులకు చదువులుండవు. పెద్దలకు పనీపాటలు ఉండవు. బతుకు భారంగా మారి సీజనల్ వ్యాధులు బారీన పడి జనం నానా కష్టాలు పడటం పరిపాటి. రోజుల తరబడి వాగులో వరద నీరు ఉధృతి తగ్గక పనీపాట లేక కుటుంబాలు గడవక నానా ఇబ్బందులు ఆ సమయంలో గిరిజనులు ఎదుర్కొంటారు. ఎన్నో ఏండ్లు గా వెలగపల్లి గుంపెన పల్లి ల మధ్య సీతపల్లి వాగుకు వంతెన నిర్మించాలనే గిరిజనుల విజ్ఞప్తి దశబ్దాలుగా కలగానే మిగులుపోతుంది. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు అధికారులు మారుతున్న ఆ నాలుగు గ్రామాల ప్రజల తలరాతలు మాత్రం మారటం లేదు. గతంలో సీజనల్ వ్యాధులతో పాటు డయేరియా సోకి వి రామన్న పాలెం గ్రామాన్ని అతలాకుతలం చేసింది ఇలాంటి వర్షాకాలంలోనే ఆయా గ్రామాలకు వైద్య సిబ్బంది వెళ్ళటం కూడా కత్తి మీద సాములాంటిదే. ప్రభుత్వాలు మారినా ప్రజల బతుకులు మారని దయనీయ స్థితి అక్కడ గిరిజనులిది. ఇప్పటికైనా పాలక ప్రభుత్వం వాగుకు వంతెన నిర్మించి గిరిజన ప్రజల కష్టాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.

శత శాతం ఉద్యోగాలు గిరిజనులకేనని ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి

గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు చిన్నయ్యపడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : గిరిజన ప్రాంతంలో శత శాతం ఉద్యోగాలు గిరిజనులకేనని ప్రపంచ ఆదివాసీల దినోత్సవం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటన చేయాలని గిరిజన సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ప్రపంచ ఆదివాసుల దినోత్సవం జయప్రదం చేయాలని, ఆదివాసి గిరిజన సంఘం ముదిరించిన కరపత్రాలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఆదివాసుల హక్కుల దినోత్సవంగా ప్రకటన చేయాల్సిన అవసరం ఉందంటూ ఆగస్టు 9న జీవో నెంబర్ 3 ను పునరుద్ధరిస్తామని, అదే క్రమంలో గిరిజన ప్రాంతంలో శతశాతం ఉద్యోగాలు గిరిజనులకే కేటాయిస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేయాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. సాధారణ డిఎస్సి వల్ల గిరిజన నిరుద్యోగులకు ఒరిగేది ఏమి లేదని, అందుకోసం ట్రైబల్ స్పెషల్ డిఎస్సి భర్తీకి చర్యలు తీసుకుంటూ ప్రకటన చేయాలన్నారు.ఇదిగాక ఇప్పటికే కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వానికి కూటమిగా చంద్రబాబు మద్దతు ఇచ్చి ఉన్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఆదివాసులను అడవి నుంచి దూరం చేసేటటువంటి నూతన అటవీ చట్టాలను కేంద్రం తీసుకొస్తున్నదని, దానిపైన ఆదివాసులకు న్యాయం చేస్తూ గిరిజన వ్యతిరేక అటవీ చట్టాన్ని ఏ విధంగా వ్యతిరేకిస్తారో ప్రకటన చేయాలని, గిరిజనులను ముంచేసే హైడ్రో పవర్ ప్రాజెక్టు లాంటి ప్రాజెక్టులు అదానీకి కట్టపెట్టే చర్యలను ఇదివరకే వ్యతిరేకిస్తూ పోరాడుతున్నామని, దానిపైన ముఖ్యమంత్రి స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతానికి గతంలో కేటాయించిన నిధులు సక్రమంగా ఖర్చు చేయలేదని ఈ బడ్జెట్లో ఎక్కువ కేటాయించమని చెప్పుకుంటున్నారని అది కూడా పూర్తిస్థాయిలో ఖర్చుపెడతారన్న నమ్మకం లేదన్నారు. ఆ విషయంలో గిరిజనులకు కేటాయించిన నిధులను పైసా తో సహా సక్రమంగా ఖర్చు పెట్టేలా చంద్రబాబు హామీ ఇవ్వాలని అన్నారు.

ఇంకోపక్క పోలవరం నిర్వాసితులు సుమారు రెండున్నర లక్షల మంది కి ప్రభుత్వం ఇప్పటివరకు పునరావాసం కల్పించలేదని ఏ విధమైన సహకారాలు ఇవ్వలేదని తక్షణమే పోలవరం బాధితులను ఆదుకునే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు లేక మౌలిక సదుపాయం లేక చిన్నచిన్న అనారోగ్య కారణాలతో గిరిజనలు చనిపోతున్నారని వాటిని అధిగమించడానికి సమగ్రమైన ప్రణాళిక ఏంచేస్తారో కూడా ఆదివాసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి బహిరంగంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ ఆగస్టు 9న జరగ బోయే ప్రపంచ ఆదివాసుల దినోత్సవం ఉన్న నేపథ్యంలో ఆగస్టు 8న ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో పాడేరులో రాష్ట్ర సదస్సు ఉంటుందని దానికి ఆదివాసి అధికారి రాష్ట్రీయ మంచ్ జాతీయ చైర్మన్, భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని, ఆ సదస్సులో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు పై రానున్న రోజుల్లో ఏం చేయాలన్న కార్యాచరణ రూపొందించనున్నామని తెలియజేశారు. తొమ్మిదో తారీఖున ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా వాడవాడలా గిరిజనులు నిరుద్యోగ యువత, అన్ని వర్గాల గిరిజనులందరూ కలిసి పండగ వాతావరణం లో ఆగస్టు 9న ఆదివాసుల హక్కుల దినోత్సవం జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్, నిరుద్యోగ యువత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలంలో శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని, సర్వసభ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పాల్గొన్నారని స్థానిక ఎంపీడీవో కే కిరణ్ కుమార్ తెలిపారు సమావేశంలో ఆయా శాఖల వారీగా వారి వారి జరిగిన అభివృద్ధి నివేదికను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని ఎంపీడీవో ఆదేశించారు ముందుగా వైద్య శాఖ పై చర్చ జరగగా సిహెచ్ లో రోగులకు భోజనం సదుపాయం సరిగ్గా లేదని వైస్ ఎంపీపీ లు సత్యనారాయణ, భాగ్యవతి ఆరోపించారు. దీనిపై స్థానిక వైద్యాధికారిని స్పందిస్తూ రోగులకు సరైన సమయంలో భోజనం సదుపాయం అందించేందుకు చర్యలు చేపడతామని ఆమె అన్నారు. తర్వాత వ్యవసాయ శాఖ పై చర్చ జరగగా ఏవో శ్రీనివాసు బాబు మాట్లాడుతూ.. గత రెండు వారాలుగా కురిసిన భారీ వర్షాలకు 66 గ్రామాలలో సుమారు 300 ఎకరాలు పంట నష్టం జరిగిందని దీనిపై జిల్లా నుంచి శాస్త్రవేత్తలు సైతం వచ్చి పరిశీలించి జిల్లా కలెక్టర్కు నివేదిక పంపించడం జరిగిందని ఆయన బదులిచ్చారు అనంతరం దారిలో సర్పంచ్ మాట్లాడుతూ నది పరివాహక ప్రాంతంలో బోట్లు వలలు గిరిజన మత్స్యకారులకు పంపిణీ చేయాలని, అలాగే లైసెన్సులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తరువాత వెటర్నరీ పై చర్చ జరగక సిగ్మెంట్ ఎంపీటీసీ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పశువులు మేకలు అధికంగా మండలంలో మృతి చెందాయని తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించి నష్టపరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అనంతరం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఏపీవో మాట్లాడుతూ.. ఎంజి ఎనర్జీఎస్ ద్వారా రైతులకు మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని, ఉపాధి కూలీలకు మే నెల వరకు కూలి సొమ్ము చెల్లించామని బకాయి ఉన్న సొమ్ముని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన అన్నారు. తర్వాత విద్యాశాఖ పై చర్చ జరగగా మండలంలో పలు పంచాయతీలలో పాఠశాల భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు సర్పంచులు ఆరోపించారు దీంతో మండల విద్యాశాఖ అధికారి, ఏటిడబ్ల్యూ మాట్లాడుతూ పాఠశాల భవనాలు లేని గ్రామాలకు ప్రతిపాదనలు పంపించామని మంజూరైన వెంటనే నిర్మాణాలు చేపడతామని వారు బదులిచ్చారు. కార్యక్రమంలో అన్ని శాఖ అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

కళాశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-బలిజపేట : ప్రతీ ఒక్కరు బాగా చదువుకుంటే వారి జీవితము ఉన్నతముగా మలుపు తిరిగేందుకు అవకాశం ఉందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనుల విజయచంద్ర అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రభుత్వము అందజేసిన నోటుపుస్తకాలు, బ్యాగులు శుక్రవారం అందజేశారు.ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉద్యోగము సంపాదించే వారి కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ ఎం జ్యోతి,కళాశాల అధ్యాపకులు, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పెంకి వేణుగోపాల నాయుడు గొట్టాపు వెంకటనాయుడు, బి రవికుమార్, ఎస్ గౌరునాయుడు, ఎం పెదపాపినాయుడు తదితరులుపాల్గొన్నారు.

తహాశీల్దార్లు సమర్థవంతమైన సేవలు అందించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : మండలాల్లో తహాశీల్దార్లు సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం కలెక్టర్ సమావేశం జరిగింది. రెవెన్యూ అంశాల పట్ల సానుకూలంగా స్పందించి మంచి పరిష్కారం చేయాలనిస్పష్టం చేశారు. రికార్డులు పక్కాగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే సమస్యలు మండల స్థాయిలో పరిష్కారం కావాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. సమస్యలపై ముఖ్యంగా భూసమస్యల పట్ల క్షుణ్ణంగా విచారణ చేయాలని ఆయన ఆదేశించారు. మండలాల్లో సంభవించే విపత్తులు, ఇతర సమస్యలను ముందుగా గుర్తించే విధంగా వ్యవహరించాలని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి సమాచారం పక్కాగా కలిగి ఉండాలని ఆయన ఆదేశించారు. ఆర్ ఓ ఎఫ్ ఆర్, భూ సేకరణ, గృహ నిర్మాణం, తదితర అంశాలపైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. పారిశ్రామిక తదితర అవసరాలకు జిల్లాలో లాండ్ బ్యాంక్ అవసరమని, అందుకు అవసరమగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక,ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి జి కేశవనాయుడు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, పాలకొండ రెవిన్యూ డివిజనల్ అధికారి వి వెంకటరమణ, జిల్లా కలెక్టర్ కార్యాలయ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

నిత్యావసర వస్తువుల ధరల స్థిరీకరణ - జేసీ శోభిక : జిల్లాలో నిత్యావసరవస్తువుల ధరలను స్థిరీకరించడానికి, మార్కెట్లో సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో స్పెషల్ కౌంటర్లు ప్రారంభించామని జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోబిక తెలిపారు. ఈకౌంటర్లలో నాణ్యత కలిగిన కందిపప్పు, బియ్యం అందుబాటు ధరలకు విక్రయిస్తారని అన్నారు. ఈ కేంద్రాల్లో కందిపప్పు (దేశవాళీ రకం) కిలో రూ.160 నుంచి 150, బియ్యం (ఫైన్ స్టీం బియ్యం) కిలోకు రూ.49 నుంచి రూ.48, ఫైన్ ముడి రాబియ్యం కిలో రూ.48 నుంచి రూ.47 నిర్ణయించామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా రైతు బజార్లు, ఇతర షాపులలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం రావికోన గ్రామంలో మండల లీగల్ సర్వీస్ కమిటీ, రెడ్క్రాస్, లైన్స్ క్లబ్, ఐఆర్పీడబ్ల్యూఎ, డాక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మిమ్స్ హాస్పిటల్(నెల్లిమర్ల) విజయనగరం జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లా వైద్యశాఖ సౌజన్యంతో శుక్రవారం మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్.దామోదరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి దామోదరరావు మాట్లాడుతూ రావికోన మారుమూల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అవశ్యకమన్నారు. సీజనల్ వ్యాధులు మలేరియా చిన్న పిల్లల వ్యాధులు మహిళలు గర్భకోశ వ్యాధులపై అవగాహన కలిగించడంతో పాటు వ్యాధులకు వైద్య పరీక్షలు చేయడం ముదావహం అన్నారు. మందులు ఉచితంగా అందించడం జరుగుతుందని అవసరమైన వారికి ఆపరేషన్లు చేయుటకు కూడా అవకాశం ఉందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని గిరిజనులు దీనిపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. వేడికాచి చల్లార్చిన నీళ్లు తాగాలని, నిల్వ ఆహార పదార్థాలు తినరాదని, మలేరియా జ్వరాలపై దృష్టి పెట్టాలని తగు మందులు తీసుకొని జాగ్రత్తగా పడాలని ఆయన సూచించారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంలో దోమల బారినపడకుండా దోమతెరలు కూడా అందజేయాలని జిల్లా వైద్య శాఖను ఆదేశించారు. ఈ సందర్భంగా జిపి స్కూల్ ఆవరణలో మొక్కలు నాటారు. రావికోన, చందలింగి, కొత్తవలస, అడ్డూరివలస, ఆర్కే బట్టివలస గ్రామాలకు సుమారు 250 మందికి వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు స్త్రీలకు హైజెనిక్ కిట్లను అందచేశారు. అంతేకాకుండా పాడైపోయిన రేకుల ఇళ్లకు టార్పాలిన్లు అందచేశారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు బి.ఎన్.బి రావు ఆధ్వర్యంలో సుమారు 300 పులిహోర ప్యాకెట్లు, వైద్యులకు వాటర్ బాటిల్లు, బిస్కెట్లు, టీలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం&హెచ్ఓ టి.జగన్మోహన్రావు, పార్వతీపురం జిల్లా ఆసుపత్రి సూపరెంటెండెంట్ డా.బి.వాగ్దేవి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పార్వతీపురం అధ్యక్షులు డా.యాళ్ల వివేక్, జయప్రకాష్ బాబు, అడ్డూరివలస పి.హెచ్.సి సిబ్బంది, రావికోన సర్పంచ్ రామస్వామి, పార్వతీపురం వైద్యులు, మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యులు డా.భోగి ఈశ్వరరావు, డా. దుర్గాప్రసాద్, డా. మధుసూదన్, మిమ్స్ హాస్పిటల్ వైద్యులు, ఐఆర్పిడబ్ల్యూఎ సంస్థ డైరెక్టర్ ప్రకాష్, లైన్స్క్లబ్ సభ్యులు, రెడ్క్రాస్ సభ్యులతో పాటు స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, కాంతమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షులు జివిఆర్ఎస్ కిషోర్, మిమ్స్ పిఆర్ఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అధ్వాన్నంగా ప్రధాన కూడలి రహదారి

- చినుకు పడితే కాలు కధపలేని వైనం - ఇబ్బంది పడుతున్నా పాదచారులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం రేఖపల్లి ప్రధాన కూడలి లో గుంతలు పడి చింతూరు వెళ్లే మార్గం మొత్తం నీరు చేరి వాహన రాకపోకలకు, పాదచారులకుఇబ్బందికరంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరదల సమయంలో పునరావాస కేంద్రాలకు వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్నటువంటి రేకపల్లి కూడలి నుండి తాహసిల్దార్ కార్యాలయం కు వెళ్లే రోడ్డు గత ఇరవై సంవత్సాలు క్రితం వేసినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు మరమత్తులు తూతూ మంత్రంగా చేపట్టిన . అత్యంత రద్దీగా ఉంటున్న ఈ కూడలి ప్రధాన రహదారి గుంతలు మయంగా మారుతున్నందని ప్రజలు వాపోతున్నారు.ఇ ప్పటికైనా సంభందిత అధికారులు తక్షణమే గుంతలు పూడ్చి రహదారి సుగమం చేయాలనిమండల ప్రజలు కోరుకుంటున్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి

విశాలాంధ్ర-జియమ్మవలస : మండలంలోగల చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు కళాశాలవ్యస్థాపకులు, మాజీ మంత్రివర్యులు శత్రుచర్ల విజయరామరాజు స్వగృహంలో ఇంటర్మీడియట్ పుస్తకాలను తన చేతులమీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ ఇప్పుడున్న పోటీ ప్రపంచంలో రాణించాలంటే ఇంటర్మీడియట్ పునాదని అందుకు ఇప్పటినుండి కష్టపడి చదివి విషయ పరిజ్ఞానం సంపాదించి శతశాతం ఉత్తీర్ణత సాధించి కళాశాలకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.రమణ, జూనియర్ లెక్చరర్స్ మహారాణా, రాధాకృష్ణ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సస్పెన్షన్ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : పింఛన్లలో అక్రమాలకు పాల్పడిన ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు సస్పెన్షన్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పింఛన్లలో అక్రమాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో వాస్తవమని వెల్లడికావడంతో పాచిపెంట మండలం కేసలి పంచాయతీ గ్రేడ్ 4 కార్యదర్శి సేనాపతి సునీత, గ్రేడ్ 5 గ్రామ కార్యదర్శి కోలక వాసులను సస్పెన్షన్ చేశారు. రెండు సంవత్సరాలు క్రితం మరణించిన వ్యక్తిపేర పింఛను పంపిణీ చేస్తున్నట్లు ధ్రువీకరణ కావడంతో సస్పెన్షన్ చేశారు.

ఉద్యాన పంటల ద్వారా అధిక ఆదాయం : ఏపీఓ

విశాలాంధ్ర-గంగవరం : ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చునని ఉద్యాన శాఖ ఏపీవో ప్రకాష్ అన్నారు.శుక్రవారం ఉపాధి హామీ పథకం ద్వారా గంగవరం మండలంలోని దోనెలపల్లి, పిడతమామిడి, మొల్లెరు, గంగవరం, లక్కొండ, యండపల్లి, పంద్రప్రోలు గ్రామ పంచాయతీ లోని 55మంది రైతులకు మామిడి, కొబ్బరి, 1 రైతు కు అల్ల నేరేడు మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కే.గంగాదేవి, సర్పంచ్, కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, మండల తెలుగుదేశం పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పాము అర్జున, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ రెండో రోజు శుక్రవారంనాడు కూడా కొనసాగించినట్లు ఎంపీడీవో ఈశ్వరరావు, పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మలు తెలిపారు. 11వేల 335 పింఛన్లకు గాను 11వేల 264 పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. మొదటిరోజు తీసుకొని వారిని గుర్తించి వారికి రెండో రోజు సచివాలయం సిబ్బంది అందజేసినట్లు తెలిపారు. పలువురు అనారోగ్య కారణాలరీత్యా ఆసుపత్రిలో ఉండడంతో సచివాలయ సిబ్బంది నేరుగా వారివద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. సచివాలయ సిబ్బంది నేరుగా ఆసుపత్రులకు వచ్చి పెన్షన్ అందజేయడం పట్ల వారు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

క్రియాశీలక సభ్యులుగా నమోదు కావాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రతిఒక్కరు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకునేందుకు ముందుకు రావాలని ఆపార్టీ నాయకులు పిన్నింటి.తులసీదాస్ కోరారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఐదు లక్షల వరకు ప్రమాద బీమా పొందవచ్చని, ప్రమాదంలో శాశ్వత వైకల్యం కలిగితే ఐదు లక్షలు, పాక్షిక వైకల్యం కలిగితే 2.5 లక్షలు రూపాయలు, ప్రమాదం జరిగితే తక్షణ సహాయం కింద 50వేల రూపాయలు పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వం పొందేందుకు 5వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-సీతంపేట : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి టి. రాహుల్ కుమార్ రెడ్డిని కలిసిన గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ సంఘం. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న ఫోర్త్ క్లాస్ ఎంప్లాయ్ నియామకం కొరకు వివరించడం జరిగింది అని అదేవిధంగా గిరిజన సంక్షేమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి జి శేషగిరిరావు మరియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నారాయణరావు మరియు రవికుమార్ అలాగే సూరిబాబు, ధర్మారావు, కే సుబ్బారావు, జయరాం మాస్టర్ సూర్యం తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వరద తక్షణ సహాయం మూడువేల రూపాయలు పంపిణీ

విశాలాంధ్ర-వి. ఆర్. పురం : శబరి గోదావరి వరద ముంపు గ్రామాల బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న తక్షణ సహాయం 3000 రూపాయలు మండలంలోని వడ్డిగూడెం ,రాజుపేట రేఖపల్లి, శ్రీ రామగిరి పంచాయతీ పరిధిలోని గ్రామాలు తదితర గ్రామాలలో శుక్రవారం అధికారులు సచివాలయ సిబ్బంది పంపిణీ చేశారు.

వివాహిత ఫిర్యాదుపై కేసు నమోదు

విశాలాంధ్ర-బెలగాం : బ్లేడుతో మెడతో పాటు శరీరం గాయపరచుకొని తనను మోసం చేసిన వ్యక్తి నుండి న్యాయం చేయాలని కోరుతూ మున్సిపాలిటీ కొత్తవలస విజయరామరాజు కాలనీకి చెందిన వంగర సత్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని అవుట్ పోస్ట్ పోలీసులు తెలిపారు. పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన ముక్కు పవన్ కుమార్ తనను పెళ్లి చేసుకుంటానని చెప్పి తనతో కలసి ఉంటున్నాడు. ఈ మధ్య తనను పెళ్ళి చేసుకోవాలని కోరగా దానికి నిరాకరించి నాపై ఆశపడకని చెప్పాడని దీనితో ఆమె మనస్థాపం చెంది ఆమె చనిపోవాలనే ఉద్దేశ్యంతో బ్లేడు తీసుకొని గాయపరచుకోవడం జరిగిందన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.